RNI-TELTEL/2017/72695

29 జూన్ 2023

# శుభ తెలంగాణ

గురువారం | మేడ్చల్

సంపుటి : 6, సంచిక :114

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website:
www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## టీఎస్పీఎస్సీ గ్రూప్ 1 ప్రిలిమ్స్ కీ విడుదల

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** టీఎస్పీఎస్సీ గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష ప్రాథమిక కీ విడుదలైంది. ప్రిలిమ్స్ కీ తో పాటు ఓఎంఆర్ షీట్లను టీఎస్పీఎస్సీ అధికార వెబ్‌సైట్‌లో ఉంచింది. వీటితో పాటు మాస్టర్ ప్రశ్నపత్రాలను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది టీఎస్పీఎస్సీ. అభ్యర్థులు https://www.tspsc.gov.in/ వెబ్‌సైట్ ఓపెన్ చేసి చెక్ చేసుకోవచ్చు. 503 గ్రూప్-1 పోస్టుల భర్తీకి గానూ జూన్ 11వ తేదీన పరీక్ష నిర్వహించింది టీఎస్పీఎస్సీ. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లా కేంద్రాల్లోని 994 సెంటర్లలో ఈ పరీక్షను చేపట్టారు. ఈ పరీక్ష కోసం 3,80,081 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.. 2,32,457 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ప్రశ్నాపత్రం లీకేజీ కారణంగా గత అక్టోబర్ 16న జరిగిన గ్రూప్ 1 పోస్టుల భర్తీకి మొత్తం 3.80 లక్షల మందికి అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు.

## ఉగ్రకలకలం..

### పోరుబందర్ టు రామగుండం వయా హైదరాబాద్

- సమీరా భాను కేంద్రంగా ఐఎస్ కేపీనెట్వర్క్ విస్తరణ
- యువతను ట్రాప్ చేస్తున్నట్టు గుర్తించిన ఏటీఎస్
- హైదరాబాద్, రామగుండం,హనుమకొండలో తనిఖీలు
- రామగుండలంలో తండ్రీకూతుళ్ల అరెస్ట్
- కూతురు కాల్ డేటా ఆధారంగా 12 మంది అనుమానితుల గుర్తింపు
- కాలాపత్తర్ మెడికల్ షాపు ఓనర్ స్టేట్ మెంట్ రికార్డ్
- హనుమకొండలో ఇద్దరి అదుపులోకి తీసుకున్న ఏటీఎస్
- సమీరా భాను కాల్ డేటా, వాట్సాప్ చాట్ ఆధారంగా సోదాలు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణలో ఉగ్రవాద కార్యకలాపాల లింకులు కలకలం రేపుతున్నాయి. గుజరాత్ లోని పోరుబందర్ కేంద్రంగా పనిచేస్తున్న ఐఎస్ కేపీ( ఇస్లామిక్ స్టేట్ ఇన్ ఖొరాసన్ (ప్రావిన్స్) నెట్ వర్క్ హైదరాబాద్ మీదుగా రామగుండం వరకు విస్తరించిందని తెలుస్తోంది. రామగుండం కు చెందిన జావిద్ హైదరాబాద్ లోని అమీర్ పేట్ లో ఓ కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్ లో జావిద్ సాఫ్ట్ వేర్ ట్రైనర్ గా పనిచేస్తున్నారు. తండ్రీ కూతుళ్లు టోలీచౌక్ లో నివాసం ఉంటున్నారు. జావిద్ కూతురు ఖాతిజాతో ఐఎస్ కేపీ నెట్ వర్క్ విస్తరణలో కీలకంగా వ్యవహరిస్తున్న సమీరా భాను టచ్ లో ఉన్నట్టు ఏటీఎస్(యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్) అధికారులు గుర్తించారు. ఆమె సోషల్ మీడియా ఖాతాలను, కాల్ డేటాను పరిశీలించారు. బక్రీద్ పండుగ కోసం తండ్రీ

వివరాలు 2లో..



## రైతుల కోసం కేంద్ర క్యాబినెట్ కమిటీ కీలక నిర్ణయాలు

- ఢిల్లీలో కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ సమావేశం
- ప్రధాన్ మంత్రి ప్రణామ్, యూరియా గోల్డ్ స్కీమ్ ల కొనసాగింపునకు ఆమోదం
- యూరియాపై సబ్సిడీ మరో మూడేళ్ల పాటు కొనసాగింపు

వివరాలు 2లో..

## త్వరలో హైదరాబాద్ కు ఔటర్ రింగ్ రైలు ప్రాజెక్ట్



హైదరాబాద్ నలువైపులా ఉన్న రైల్వే లైన్లను కలుపుతూ రింగ్ రైలు

దీంతో ప్రజా రవాణాతో పాటు వస్తు రవాణా పెరుగుతుందన్న కేంద్రమంత్రి

రైల్వే కనెక్టివిటీ లేని ప్రాంతాలకు కొత్తగా రైల్వే సదుపాయం

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణలో మరో భారీ ప్రాజెక్టుకు కేంద్రం సిద్ధమైంది. ప్రతిష్ఠాత్మక రీజినల్ రింగ్ రోడ్డుకు అనుబంధంగా ఔటర్ రింగ్ రైల్వే ప్రాజెక్టు తుది సర్వేకు పచ్చజెండా ఊపింది.

వివరాలు 2లో..

## బియ్యం లేవు.. పైసలిస్తాం

### కిలోకు రూ.34.. కర్నాటక సర్కార్ కీలక నిర్ణయం



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** కర్నాటక ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికల మేనిఫెస్టోలో కేంద్రం ఉచితంగా ఇచ్చే ఐదు కిలోల బియ్యంతో పాటు పేదలకు అదనంగా నెలకు తాము మరో ఐదు కిలోల బియ్యం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. అయితే ఇప్పుడు అదనంగా బియ్యంకు బదులుగా నగదు ఇవ్వాలని నిర్ణయించింది. బియ్యం

వివరాలు 2లో..

## భారత దేశ ఔన్నత్యాన్ని పీవీ కాపాడారు

- నిన్న మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 102వ జయంతి
- పీవీ సేవలను గుర్తు చేసుకున్న సీఎం కేసీఆర్
- ఆయన స్పూర్తితో దేశాభివృద్ధి దిశగా ముందుకెళ్తామని ప్రకటన

వివరాలు 2లో..



## ప్రగతి భవన్ నుంచే నా హత్యకు కుట్ర జరుగుతోంది

- సుపారీ ఇచ్చి చంపించేందుకు కుట్ర చేస్తున్నారన్న ఈటల
- ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి ఒక సైకో అని విమర్శ
- కౌశిక్ రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్

వివరాలు 2లో..



## ఉస్మానియా ఆసుపత్రి పరిస్థితి ఆందోళనకరం

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** దశాబ్దాల చరిత్ర కలిగిన ఉస్మాని యా ఆసుపత్రి ప్రస్తుత పరిస్థితి చూస్తే ఆందోళ నకరంగా ఉందని గవర్నర్ తమిళిసై సౌం దరరాజన్ అన్నారు. ఆసుపత్రి నూతన భవన నిర్మాణాన్ని



వివరాలు 2లో..




## దగ్గు మందులో విష పదార్థాలను ఉపయోగించిన మాయదారి ఫార్మా కంపెనీ!

మారియన్ బయోటెక్ దగ్గు మందుల్లో ప్రమాదకర ప్రొపిలెన్ గ్లైకాల్


ఫార్మా గ్రేడ్ కు బదులు పారిశ్రామిక గ్రేడ్ వినియోగించినట్టు వెల్లడి

ఇంకా పూర్తి కాని కేసు దర్యాప్తు

వివరాలు 2లో..

## భారత్ లో లేజర్ ఇంటర్నెట్...

### చేయి కలిపిన గూగుల్, ఎయిర్ టెల్



- వైర్లు అక్కర్లేకుండానే ఇంటర్నెట్
- కేవలం కాంతి కిరణాలను ఉపయోగించుకుని డేటా ప్రసారం
- కాలిఫోర్నియాలోని ల్యాబ్ లో వినూత్న టెక్నాలజీ ఆవిష్కరణ
- కాంగో నది వద్ద ప్రయోగాత్మకంగా పరిశీలన
- భారత్ లో మారుమూల ప్రదేశాలకు ఇంటర్నెట్ అందించే వెసులుబాటు

వివరాలు 2లో..

## ఢిల్లీ లిక్కర్ స్కాంలో మనీష్ సిసోడియా జైలుకు వెళ్తే..కవిత ఎందుకు వెళ్లలేదు..?

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగింపు సభలో మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి చేరుతారని తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్ రావు ఠాక్రే ప్రకటించారు. సీఎల్పీ నేత భట్టి పాదయాత్ర ముగింపు సభలో ఆయన్ను రాహుల్ గాంధీ ఘనంగా సన్మానం చేస్తారని వెల్లడించారు. జూన్ 28 బుధవారం కోదాడ

వివరాలు 2లో..



## ఒకే దేశంలో రెండు చట్టాలు పని చేయవు

ఉమ్మడి పౌరస్మృతిపై మోదీ కీలక వ్యాఖ్యలు.. ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు అత్యవసర సమావేశం

అందరికీ సమాన హక్కులు ఉంటాయని రాజ్యాంగం చెపుతోందని వ్యాఖ్య

కామన్ సివిల్ కోడ్ పై త్వరలోనే డ్రాఫ్ట్ బిల్లును తీసుకురానున్న కేంద్రం

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఉమ్మడి పౌరస్మృతిపై ప్రధాని నరేంద్ర మోదీ నిన్న కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. భోపాల్ లో బీజేపీ పార్టీ వర్కర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఒకే దేశంలో రెండు రకాల చట్టాలు పని

వివరాలు 2లో..



# ఉగ్రకలకలం..

- మొదటి పేజీ తరువాయి

కూతుళ్లిద్దరూ రామగుండం వెళ్లారు. దీంతో అక్కడికి వెళ్లిన ఏటీఎస్ అధికారులు వీళ్లిద్దరినీ ఉగ్రవాద కార్యకలాపాలు, ఐఎస్ కేపీ లో లింకులపై ప్రశ్నించారు. సమీరా భాను తో ఎప్పటి నుంచి ఎలా పరిచయమో ఆరా తీశారు. వారి స్టేట్ మెంట్లను రికార్డు చేశారు. ఖాతిజా, జావిద్ మొబైల్ ఫోన్లను సీజ్ చేశారు.ఖాతిజా కాల్ డేటా ఆధారంగా మహారాష్ట్ర, బెంగళూరు, గోవాకు చెందిన 12 మంది అనుమానితులను గుర్తించారు. ఇదిలా ఉండగా ఇవాళ ఉదయం హనుమకొండకు చెందిన మరో ఇద్దరికి ఐఎస్ కేపీతో సంబంధాలున్నట్టు గుర్తించిన ఏటీఎస్ అధికారులు వారిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

**ఎవరీ సమీరా భాను ?**

గుజరాత్ లోని సూరత్ కు చెందిన సమీరా భాను బంగ్లాదేశ్ మాడ్యూల్ కు చెందిన ఐఎస్ కేపీ( ఇస్లామిక్ స్టేట్ ఇన్ ఖొరాసన్ (ప్రావిన్స్) నెట్ వర్క్ విస్తరణలో కీలకంగా పనిచేస్తున్నట్టు ఏటీఎస్ భావిస్తున్నది. సమీరా భాను, జమ్మూ కాశ్మీర్ లోని శ్రీనగర్ కు చెందిన ఉబైర్ నసీన్, హసన్ హయత్ షా, మహమ్మద్ అజీం పాషా గుజరాత్ లోని పోరుబందర్ నుంచి సముద్ర మార్గంలో ఇరాన్ మీదుగా ఆఫ్ఘనిస్తాన్ వెళ్లాలని భావించారు. పక్కా సమాచారంతో ఏటీఎస్ అధికారులు వీరిని అదుపులోకి తీసుకొని విచారించగా లింక్ బయటపడింది. సమీరాబాను భారత్ లో ఉగ్రవాద కార్యకలాపాల విస్తరణకు సోషల్ మీడియా వేదికగా నెట్ వర్క్ ఏర్పాటు చేసుకుంటున్నట్టు ఏటీఎస్ నిర్ధారణకు వచ్చింది. ఇందులో భాగంగా హైదరాబాద్ లోని కాలాపత్తర్ కు చెందిన మెడికల్ షాపు యజమాని ఫసి ఉల్లా అనే వ్యక్తితో సంబంధాలు ఏర్పాటు చేసుకున్నట్టు గుర్తించిన ఏటీఎస్ అధికారులు నిన్న హైదరాబాద్ చేరుకొని ఫసి ఉల్లాను అదుపులోకి తీసుకొని ప్రశ్నించారు. ఆయన మొబైల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్నారు. సమీరాబాను జమ్మూ కాశ్మీర్ లోని శ్రీనగర్ కు చెందిన ఉబైర్ నసీన్, హసన్ హయత్ షా, మహమ్మద్ అజీం పాషాను ఆన్ లైన్ ద్వారానే సంప్రదించి ఉగ్రవాదం వైపు మళ్లించినట్టు ఏటీఎస్ భావిస్తోంది. ఆమె కాల్ డేటా, సోషల్ మీడియా అకౌంట్స్, వాట్సాప్ చాట్ ను అధికారులు పరిశీలిస్తున్నారు. ఆమె ఎవరెవరితో సంబంధాలు కలిగి ఉన్నారు..? ఎలాంటి కార్యకలాపాలకు స్కెచ్ వేశారు..? అనే కోణంలో ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు.

ఇటీవల పోరుబందర్‌లో పట్టుబడ్డ ఐఎస్ కేపీ ఉగ్రవాదులతో సంబంధాలపై ఆరా తీయగా.. పాతబస్తీలో ఉగ్ర కార్యకలాపాలు నడిపేందుకు ప్రయత్నించిన సుబేరాభాను అనే మహిళను అహ్మదాబాద్ ఏటీఎస్ అధికారులు ఇటీవల అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్ పాతబస్తీకి చెందిన ఫసీఉల్లా అనే వ్యక్తితో సుబేరాకు సంబంధాలున్నట్లు గుర్తించారు. ఫసీని కూడా గుజరాత్ ఏటీఎస్ పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఈ క్రమంలోనే హైదరాబాద్ లో తనఖీలు చేసింది గుజరాత్ ఏటీఎస్ బృందం. ఐఎస్ఐఎస్ కు ఐఎస్ కేపీ అనుబంధ సంస్థగా పనిచేస్తుంది. ఈ కార్యకలాపాలలో సుబేరా భాను అనే యువతీ ప్రధాన సూత్ర దారిగా వ్యవహరిస్తోంది. సుబేరా భాను పలువురుని ఆన్ లైన్ ద్వారా ఉగ్ర కార్యకలాపాల్లోకి లాగుతున్నట్లు గుర్తించారు.

# త్వరలో హైదరాబాద్ కు ఔటర్ రింగ్ రైలు ప్రాజెక్ట్

- మొదటి పేజీ తరువాయి

ఇందుకోసం రూ.14 కోట్లను కేటాయించ నుంది. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బుధవారం ఢిల్లీలో తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ... హైదరాబాద్ నలువైపులా ఉన్న రైల్వే లైన్లను కలుపుతూ ఔటర్ రింగ్ రోడ్డుకు అనుబంధంగా రింగ్ రైలు ప్రాజెక్టు నిర్మాణం ఉంటుం దన్నారు. ప్రజారవాణాతో పాటుగా వస్తువుల రవాణా కూడా పెరిగి, వ్యాపారపరంగా గణనీయమైన అభివృద్ధికి బాటలు పడతాయన్నారు. ఇదివరకు రైల్వే కనెక్టివిటీ లేని ప్రాంతాలకు కొత్తగా రైల్వే సదుపాయం వస్తుందన్నారు. ఆయా ప్రాంతాల నుండి హైదరాబాద్ కు త్వరగా.. అలాగే సులభంగా చేరుకోవచ్చునన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు చుట్టుపక్కల వచ్చే పరిశ్రమలు, మాల్స్, వినోద కేంద్రాలు, శాటిలైట్ టౌన్స్ మొదలైన వాటి ద్వారా లక్షలాది కొత్త ఉద్యోగాలు వస్తాయ న్నారు. దీంతో విద్య, ఉపాధి, వ్యాపార అవకాశాలు పెరుగుతాయని, మెడికల్ సౌకర్యాలు కూడా సమయానికి ద అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఈ సమయంలో ఈ సరికొత్త రైల్వే ప్రాజెక్టు ద్వారా సౌలభ్యం చాలా పెరుగుతుందన్నారు. మొత్తంగా హైదరాబాద్ తో పాటు తెలంగాణ అభివృద్ధికి ఇది దోహదపడుతుందన్నారు.

# ఢిల్లీ లిక్కర్ స్కాంలో మనీష్ సిసోడియా జైలుకు వెళ్తే..కవిత ఎందుకు వెళ్లలేదు..?

- మొదటి పేజీ తరువాయి

నియోజకవర్గం మామిళ్లగూడెంలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్కతో ఠాక్రే సమావేశమయ్యారు.

సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పీపుల్స్ పాదయాత్రను విజయవంతంగా పూర్తి చేశారని మాణిక్ రావు ఠాక్రే అన్నారు. భట్టి చేపట్టిన పాదయాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని చెప్పారు. కాంగ్రెస్ భావజాలాన్ని అన్ని వర్గాల్లోకి భట్టి తన పాదయాత్ర ద్వారా తీసుకువెళ్లడంలో విజయవంతమయ్యారని ప్రశంసించారు. మార్చి 16న ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గంలో మొదలైన పాదయాత్ర 105 రోజుల్లో 36 నియోజకవర్గాలు, 600 గ్రామాలకు పైగా చుట్టేసి 1221 కిలోమీటర్లు పూర్తి చేసుకున్నదని వివరించారు. పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి హాథ్ సే హాథ్ జోడో యాత్ర, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క భగభగ మండే ఎర్రటి ఎండలను సైతం లెక్కచేయకుండా పాదయాత్రను చేశారని తెలిపారు. ఈ యాత్రలు కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి దోహదపడతాయని పేర్కొన్నారు. ఆదిలాబాద్ నుంచి కోదాడ వరకు కొనసాగిన పాదయాత్రలో ఏఐసీసీ, పీసీసీ నాయకులు పాల్గొన్నారని ఠాక్రే వెల్లడించారు. మరో మూడు రోజుల్లో పాదయాత్ర ముగియనున్న నేపథ్యంలో ఖమ్మంలో జూలై 02న నిర్వహించే తెలంగాణ జనగర్జన సభ ఏర్పాట్లు, పాదయాత్ర ముగింపు నిర్వహణను పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ దగ్గరుండి కోఆర్డినేషన్ చేస్తారని చెప్పారు. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్ర ఖమ్మంలోకి ప్రవేశించగానే మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆయన కార్యకర్తలు ఎదురొచ్చి ఘనంగా స్వాగతం పలుకుతారని చెప్పారు.

ప్రజల బాగుకోసం సోనియా గాంధీ ఇచ్చిన తెలంగాణలో సీఎం కేసీఆర్ కుటుంబం మాత్రమే బాగుపడింది కానీ.. జనం మాత్రం బాగుపడలేదని మాణిక్ రావు ఠాక్రే విమర్శించారు. ప్రజల సంపదను కేసీఆర్ లూటీ చేస్తున్నారని ఆరోపించారు. మహారాష్ట్రకు 600 వాహనాలతో వెళ్లడం వెనక దాగివున్న ఉద్దేశం ఏంటి అని కేసీఆర్ ను ప్రశ్నించారు. వేల కోట్ల రూపాయలు ఇతర రాష్ట్రాల్లో ప్రచారం చేయడానికి కేసీఆర్ కు ఎవరు ఇస్తున్నారని నిలదీశారు. కేసీఆర్ ఖర్చు పెడుతున్న ప్రతి పైసా ప్రజలది కాదా అని అన్నారు.

వచ్చే ఎన్నికల్లో బీజేపీకి లాభం చేకూర్చే విధంగా కేసీఆర్ ప్రయత్నం చేస్తున్నాడని మండిపడ్డారు. లిక్కర్ స్కాంలో ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా ఇప్పటికి జైల్లోనే ఉన్నారని, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ను సైతం విచారణ చేశారని గుర్తు చేశారు. అదే స్కాంలో నిందితురాలుగా ఉన్న కేసీఆర్ కుమార్తె కవితను ఇవ్వాలో, రేపు అరెస్టు చేస్తామని హడావిడి చేసిన దర్యాప్తు సంస్థలు ఎందుకు సైలెంట్ గా ఉన్నాయిని ప్రశ్నించారు. ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి, కేసీఆర్ కూతురు కవిత ఇద్దరు ఒక కేసులో నిందితులైనప్పుడు కవితను ఎందుకు అరెస్టు చేయడం లేదో ప్రజలు ఆలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇంటికో ఉద్యోగం ఇస్తానని హామీ ఇచ్చిన సీఎం కేసీఆర్ తొమ్మిదిన్నర సంవత్సరాలలో నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా మోసం చేశారని మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీలు కూడా అమలు చేయలేదని అన్నారు. ఎన్నికల హామీలను విస్మరించిన కేసీఆర్ ను ప్రజలు నమ్మడం లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజలు ఇప్పుడు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని ఠాక్రే వెల్లడించారు.

# ఒకే దేశంలో రెండు చట్టాలు పని చేయవు

- మొదటి పేజీ తరువాయి

చేయవని అన్నారు. దేశ ప్రజలం దరికీ సమాన హక్కులు ఉండాలని రాజ్యాంగం చెపుతోందని... ఉమ్మడి చట్టాలు ఉండాలని సుప్రీంకోర్టు కూడా పలు సందర్భాల్లో చెప్పిందని గుర్తు చేశారు. దేశంలోని రాజకీయ పార్టీలు ముస్లింలను ఓటు బ్యాంకు రాజకీయాలకు వాడుకుంటున్నాయని... ఇలాంటి బుజ్జగింపు రాజకీయాలను బీజేపీ చేయదని స్పష్టం చేశారు. ఒక కుటుంబంలో ఒక వ్యక్తికి ఒక న్యాయం, మరొక వ్యక్తికి మరో న్యాయం ఉంటాయా? అని మోదీ ప్రశ్నించారు. ఒక్కొక్కరికి ఒక్కో న్యాయం ఉంటే ఆ కుటుంబం మనుగడ సాగించగలదా? అని అడిగారు. ఇలాంటి ద్వంద్వ విధానం ఉంటే దేశం ఎలా ముందుకు సాగుతుందని ప్రశ్నించారు. రాజ్యాంగంలో కూడా అందరికీ సమాన హక్కులు ఉంటాయనే విషయం స్పష్టంగా ఉందని చెప్పారు. విపక్షాలు ఎప్పుడూ ముస్లిం జపం చేస్తుంటాయని... నిజంగా ముస్లింలపై వారికి అంత నిజమైన ప్రేమ ఉంటే ముస్లింలు విద్య, ఉద్యోగాల విషయంలో ఎందుకు వెనుకబడ్డారని ప్రశ్నించారు. మోదీ చేసిన వ్యాఖ్యలు దేశ వ్యాప్తంగా చర్చనీయాంశం అయ్యాయి. మరోవైపు, ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేసిన గంటల వ్యవధిలోనే ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు అత్యవసర సమావేశాన్ని నిర్వహించింది. వర్చువల్ గా జరిగిన ఈ సమావేశం దాదాపు మూడు గంటల పాటు కొనసాగింది. ప్రధాని మోదీ వ్యాఖ్యలకు సంబంధించి న్యాయపరమైన కోణంలో ఏం చేయవచ్చనే దానిపై వీరు చర్చించారు. లాయర్లు, న్యాయశాస్త్ర నిపుణులు వెల్లడించిన అభిప్రాయాలను లా కమిషన్ కు అందించాలని వీరు నిర్ణయించారు. ఉమ్మడి పౌరస్మృతిపై కొత్తగా సంప్రదింపుల ప్రక్రియను ఇటీవలే లా కమిషన్ ప్రారంభించింది. వివిధ మతాల పెద్దల నుంచి అభిప్రాయాలను సేకరించే ప్రక్రియను మొదలుపెట్టింది. కామన్ సివిల్ కోడ్ కు సంబంధించి త్వరలోనే కేంద్ర ప్రభుత్వం డ్రాఫ్ట్ బిల్లును తీసుకురానున్న నేపథ్యంలో... లా కమిషన్ ఈ ప్రక్రియను ప్రారంభించింది.

# భారత్ లో లేజర్ ఇంటర్నెట్...

కాంతి కిరణాల సాయంతో ఇంటర్నెట్ డేటాను ప్రసారం చేసే సరికొత్త లేజర్ టెక్నాలజీ కాలిఫోర్నియాలోని ఇన్నోవేషన్ ల్యాబ్ లో ఆవిష్కరించారు. గూగుల్ మాతృ సంస్థ ఆల్ఫాబెట్ ఈ లేజర్ ఆధారిత ఇంటర్నెట్ సాంకేతికతను అభివృద్ధి చేసింది. ఈ టెక్నాలజీ పేరు ఎక్స్. భారత్ లోనూ ఈ లేజర్ ఇంటర్నెట్ సౌకర్యాన్ని అందించనున్నారు. అందుకోసం ఆల్ఫాబెట్ తో దేశీయ టెలికాం దిగ్గజం ఎయిర్ టెల్ చేతులు కలిపింది. లేజర్ ఆధారిత టెక్నాలజీ సాయంతో దేశంలోని మారుమూల ప్రాంతాలకు కూడా ఇంటర్నెట్ సౌకర్యం అందించనున్నారు. ఈ టెక్నాలజీని ఆఫ్రికా ఖండంలోని కాంగో నది పరిసరాల్లో ప్రయోగాత్మకంగా పరిశీలించారు. ఈ నది విశాలమైనది. ఈ నదికి ఒకవైపున కిన్షాసా, మరో వైపున బ్రాజవిల్ నగరం ఉన్నాయి. ఈ రెండు సిటీల మధ్య ఇంటర్నెట్ కేబుల్స్ వేయాలంటే 400 కిలోమీటర్లు చుట్టూ తిరిగి రావాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో, లేజర్ టెక్నాలజీని ఇక్కడ పరీక్షించి చూశారు. నదికి రెండు వైపులా లేజర్ టవర్ లు ఏర్పాటు చేసి, వాటి నుంచి వెలువడే కిరణాల సాయంతో ఇంటర్నెట్ డేటాను ప్రసారం చేశారు. 20 రోజుల పాటు గరిష్ఠంగా 20 జీబీపీఎస్ స్పీడ్ తో 700 టెరాబైట్ల డేటా ప్రసారం చేశారు. అయితే, పక్షులు, మంచు వంటి కొన్ని అడ్డంకుల వల్ల ఇంటర్నెట్ ప్రసారాలకు అంతరాయం ఏర్పడినట్టు గుర్తించారు. ఈ లేజర్ ఇంటర్నెట్ భారత్ లోని మారుమూల ప్రదేశాలకు ఉపయుక్తంగా ఉంటుందని ఆల్ఫాబెట్, ఎయిర్ టెల్ భావిస్తున్నాయి.

# బీసీలను మరోసారి మోసం చేసేందుకు కేసీఆర్ కుట్ర.. బీసీ సంఘం నేతల ఆగ్రహం

ఎన్నికలు సమీపిస్తున్న వేళ బీసీలను మరోసారి మోసం చేసేందుకు కుట్ర పన్నాడని...బీసీ బంధు పేరుతో బీసీల మధ్య చిచ్చుపెడుతున్నాడని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ లాల్ కృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. జూన్ 28వ తేదీ బుధవారం వికారాబాద్ జిల్లా పరిగిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. చాలా మంది ముఖ్యమంత్రులు వచ్చి పోయారు కానీ బీసీలను కేసీఆర్ మోసం చేసినట్లు ఎవరు చేయలేదని.. తెలంగాణ ఉద్యమంలో బీసీలే ఎక్కువ పాల్గొన్నారని గుర్తు చేశారు. బీసీలు రాష్ట్ర సాధనకు ప్రాణ త్యాగాలు చేశారని.. ఏ ఒక్క అమర వీరుడి కుటుంబానికి న్యాయం చేయలేదని మండిపడ్డారు.తెలంగాణలో 60% మంది బీసీలు ఉన్నారని.. కేసీఆర్ చేసిన అప్పుల్లో అధిక భారం మోసేది బీసీలేనని అన్నారు. బీసీలకు ఆర్థిక సాయం అనే పేరుతో ఒక్కో వ్యక్తి నుండి అప్లికేషన్ కోసం 350 రూపాయలు ఖర్చు అవుతుందని తెలిపారు. రాష్ట్రం మొత్తం 5 లక్షల 13 వేల మంది బీసీ బంధుకు అప్లయ్ చేశారని స్పష్టం చేశారు. వికారాబాద్ జిల్లాలో 13 వేల పై చిలుకు మంది ఆప్లై చేశారాన్నారు. తెలంగాణ ఏర్పడ్డ నాటి నుండి వికారాబాద్ జిల్లాను చిన్న చూపు చూస్తున్నారని విమర్శించారు. బీసీలందరికీ(ఉపకులాకు)ఒకే సారి రూ.లక్ష ఆర్థిక సాయం అందించాలని కోరారు. లేని పక్షంలో పార్టీలకు అతీతంగా బీసీలందరిని ఏకం చేసి గ్రామాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే లను, నాయకులను తిరుగనియ్యమని.. చిత్తు చిత్తుగా కేసీఆర్ ను ఓడిస్తామని బీసీ సంక్షేమ సంఘం నేతలు హెచ్చరించారు.

## బియ్యం లేవు.. పైసలిస్తాం

- మొదటి పేజీ తరువాయి

కొనుగోలు చేసేవరకు ఎఫ్‌సిఐ (ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) ప్రామాణికంగా కిలో బియ్యంకు గానూ రూ.34గా ఇస్తామని ప్రకటించింది. 2023జూన్ 28 బుధవారం రోజున సీఎం సిద్ధరామయ్య అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. 2023 జులై 1 నుంచి బియ్యానికి బదులుగా నగదు పంపిణీ ప్రారంభమవుతుందని కిలో బియ్యం రూ.34గా ఇస్తామని పౌర సరఫరాల శాఖ మంత్రి కెహెచ్ మునియప్ప వెల్లడించారు. తాము బియ్యం కోసం ప్రయత్నించాము, కాని తమకు అవసరమైన బియ్యం సరఫరా చేయడానికి ఏ సంస్థ ముందుకు రాలేదన్నారు మునియప్ప . ఈ డబ్బును నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకం కింద బియ్యం కొనుగోలు యథాతథంగా కొనసాగుతుందని మంత్రి స్పష్టం చేశారు. ఒక కుటుంబానికి 5 కిలోలు, ఇద్దరు సభ్యుల కుటుంబానికి 10 కిలోలు, ఐదుగురు సభ్యుల కుటుంబానికి 25 కిలోల బియ్యం కేటాయించినట్లు మంత్రి వివరించారు. అదే లెక్కన కిలో బియ్యం రూ.34, 5 కిలోల బియ్యం పొందుతున్న కుటుంబానికి రూ.150, 10 కిలోల బియ్యం అందు తున్న కుటుంబానికి రూ.340. అలాగే 25 కిలోల బియ్యం పొందే కు టుంబానికి రూ.850 అందజేస్తామని మంత్రి వివరించారు.బియ్యానికి బదులు నగదు ఇవ్వాలన్న నిర్ణయం తాత్కాలికమేనని మునియప్ప తెలిపారు. బియ్యం సేకరణను ప్రభుత్వం కొనసాగిస్తుందని. సరిపడా బియ్యం అందుతాయని నిర్ధారించుకున్న తర్వాత డబ్బుకు బదులు బియ్యం ఇస్తుందని తెలిపారు . అయితే అప్పటి వరకు బియ్యం బదులు డబ్బులు ఇవ్వాలని నిర్ణయించామని తెలిపారు.

## దగ్గు మందులో విష పదార్థాలను ఉపయోగించిన మాయదారి ఫార్మా కంపెనీ!

ప్రాణాలను కాపాడాల్సిన ఉత్పత్తులు.. చిన్నారుల ప్రాణాలను బలి తీసుకోవడం వెనుక దారుణ వాస్తవం వెలుగులోకి వచ్చింది. స్వప్రయోజనాల కోసం, లాభాల కోసం మారియన్ బయోటెక్ అనే ఫార్మా కంపెనీ అనైతిక పోకడలు పోయినట్టు వెల్లడైంది. గతేడాది భారత్ కు చెందిన మారియన్ బయోటెక్ ఫార్మా సంస్థ తయారు చేసిన దగ్గు సిరప్ లు (యాంబ్రోనాల్, డాక్ 1 మ్యాక్స్) తాగి ఉజ్బెకిస్థాన్ లో 19 మంది చిన్నారులు ప్రాణాలు కోల్పోవడం గుర్తుండే ఉంటుంది.దీనిపై ప్రపంచ ఆరోగ్య సంస్థ సైతం ఆందోళన వ్యక్తం చేసింది. దీంతో విచారణకు భారత సర్కారు ఆదేశించింది. మారియన్ బయోటెక్ ఫార్మా గ్రేడ్ కు బదులు, ప్రమాదకర ఇండస్ట్రియల్ గ్రేడ్ ప్రొపిలెన్ గ్లైకాల్ ను వినియోగించినట్టు, దీన్ని మాయా కెమ్ టెక్ ఇండియా నుంచి కొనుగోలు చేసినట్టు సమాచారం వెలుగులోకి వచ్చింది. ఫార్మాస్యూటికల్ గ్రేడ్ మెటీరియల్స్ ను విక్రయించే లైసెన్స్ మాయా కెమ్ టెక్ కు లేదు. కేవలం ఇండస్ట్రియల్ గ్రేడ్ ఉత్పత్తులను విక్రయిస్తుంటుందని ఈ వ్యవహారం తెలిసిన వర్గాలు వెల్లడించాయి. లిక్విడ్ డిటర్జెంట్ (సబ్బు ద్రావకం), పెయింట్స్, కోటింగ్స్, పురుగు మందుల తయారీలో ఈ పారిశ్రామిక గ్రేడ్ ప్రొపిలెన్ గ్లైకాల్ ను వినియోగిస్తుంటారని కేసు దర్యాప్తుతో సంబంధం ఉన్న ఓ అధికారి వెల్లడించారు. దగ్గు మందు తయారు చేయడానికి ముందు ప్రొపిలెన్ గ్లైకాల్ ను మారియన్ బయోటెక్ టెస్ట్ చేయలేదని చెప్పారు. దీనిపై ఇంకా దర్యాప్తు కొనసాగుతూనే ఉంది. చిన్నారుల మరణం తర్వాత దగ్గు మందులను ఉజ్బెకిస్థాన్ పరీక్షించి చూసింది. ఆమోదం కాని స్థాయిలో డైఇథిలిన్ గ్లైకాల్, ఎథిలిన్ గ్లైకాల్ ఉన్నట్టు గుర్తించడం గమనార్హం.

## రైతుల కోసం కేంద్ర క్యాబినెట్ కమిటీ కీలక నిర్ణయాలు

కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ నేడు రైతులకు సంబంధించి కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. ప్రధానమంత్రి ప్రణామ్, యూరియా గోల్డ్ స్కీమ్ ల కొనసాగింపునకు పచ్చజెండా ఊపింది. రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూనే, నేల ఉత్పాకదకతపైనా కమిటీ దృష్టి సారించింది. ఆహార భద్రత, పర్యావరణ సుస్థిరత తదితర అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ కేంద్రం కేటాయించిన రూ.3.70 లక్షల కోట్ల బడ్జెట్ పరిధిలో నిర్ణయాలు తీసుకుంది. ప్రస్తుతం ఉన్న యూరియా సబ్సిడీ పథకాన్ని మరో మూడేళ్ల పాటు కొనసాగించాలని నిర్ణయించారు. 45 కిలోల యూరియా బస్తాకు రూ.242 ధరను ఇకపైనా కొనసాగించనున్నారు.

2025-26 నాటికి 195 ఎల్ఎంటీ సంప్రదాయ యూరియాకు సమానమైన 44 కోట్ల బాటిళ్ల ఉత్పత్తి సామర్థ్యంతో 8 నానో యూరియా ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నారు. గోబర్ధన్ ప్లాంట్ల నుండి సేంద్రియ ఎరువులను ప్రోత్సహించడానికి మార్కెట్ అభివృద్ధి సహాయం కోసం రూ.1451.84 కోట్లు కేటాయించారు. యూరియా గోల్డ్ పథకంలో భాగంగా సల్ఫర్ పూతతో కూడిన యూరియాను ప్రవేశపెట్టాలని నిర్ణయించారు.

## ప్రగతి భవన్ నుంచే నా హత్యకు కుట్ర జరుగుతోంది

**హైదరాబాద్ :**బీజేపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ఈటల రాజేందర్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రగతి భవన్ నుంచే తన హత్యకు కుట్ర జరుగుతోందని ఆయన ఆరోపించారు. ఈ విషయం తనకు బీఆర్ఎస్ నేతల నుంచే తెలిసిందని చెప్పారు. సుపారీ ఇచ్చి తనను చంపించేందుకు యత్నిస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి ఒక సైకో అని, శాడిస్ట్ అని, తనతో పాటు బీజేపీ కార్యకర్తలను వేధిస్తున్నారని మండిపడ్డారు. ఆయనపై కరీంనగర్ పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేశామని చెప్పారు. కౌశిక్ రెడ్డిని బీఆర్ఎస్ నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఒక సైకోను కేసీఆర్ ఎమ్మెల్సీగా నియమించారని దుయ్యబట్టారు. తన భద్రతను నియోజకవర్గ ప్రజలు, పార్టీ కార్యకర్తలే చూసుకుంటారని అన్నారు.

## భారత దేశ ఔన్నత్యాన్ని పీవీ కాపాడారు

**హైదరాబాద్ :**నిన్న మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 102వ జయంతి సందర్భంగా ఆయన సేవలను తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు స్మరించుకున్నారు. పలు సంస్కరణలతో భారతదేశ ఔన్న త్యాన్ని పీవీ కాపాడారని సీఎం కేసీఆర్ కొనియాడారు. క్లిష్ట సమయంలో దేశాన్ని కాపాడిన తెలంగాణ ముద్దుబిడ్డ పీవీ నరసింహారావు అన్నారు. నాడు పీవీ ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణల ఫలాలే నేడు దేశ ప్రజల అనుభవంలోకి వచ్చాయని సీఎం కేసీఆర్ అభిప్రాయపడ్డారు. తెలంగాణ ఠీవీ.. మన పీవీ అని అన్నారు. పీవీ స్ఫూర్తితో దేశాభివృద్ధి దిశగా ముందుకు సాగుతామని సీఎం కేసీఆర్ అన్నారు. ఆయన జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నదని వెల్లడించారు.

## ఉస్మానియా ఆసుపత్రి పరిస్థితి ఆందోళనకరం

- మొదటి పేజీ తరువాయి

త్వరగా చేపట్టాలని గవర్నర్ ట్విట్టర్ లో పేర్కొన్నారు. ఉస్మానియా ఆసుపత్రి నూతన భవన నిర్మాణానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చుకోవాలని గవర్నర్ తమిళిసై కోరారు. జస్టిస్ ఫర్ ఓజీహెచ్ పేరుతో ఉన్న ఓ ట్విటర్ ఖాతాలో ఆమె పోస్ట్ చేశారు. ఈ పోస్ట్ లో ఆసుపత్రిలో రోగులు పడుతున్న ఇబ్బందులకు సంబంధించిన ఫోటోలను ట్వీట్ లో జోడించారు. దీనితో పాటు కొత్త భవన నిర్మాణానికి జాయింట్ అసోసియేషన్ విడు దల చేసిన లేఖకు సంబంధించిన ఫోటోలను కూడా గవర్నర్ ట్వీట్ కు జత చేశారు. ఎంతో మందికి అత్యంత మెరుగైన వైద్య సేవలు అందించిన చరిత్ర ఉస్మానియా ఆసుత్రికి దక్కిందని అన్నారు. జస్టిస్ ఫర్ ఓజీహెచ్ చేసిన ట్వీట్ ను గవర్నర్ తమిళిసై రీట్వీట్ చేస్తూ.. ఆసుపత్రి దుస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు. ఆసుపత్రి నూతన భవన నిర్మాణాన్ని త్వరగా చేపట్టాటని ఆమె రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

శుభ తెలంగాణ
RNI-TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్టుగా రాసే తెలుగు దినపత్రిక
గురువారం | మేడ్చల్
29 జూన్ 2023
www.subhatelangana.in


# వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టంకై పోరాడుదాం

- అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఎఐఎపీకేఎంఎస్



**శుభ తెలంగాణ :**.వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా బుధవారం బయ్యారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ప్రతినిధి బృందం వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం ఈ కార్యక్రమం ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ ప్రజాపంథ బయ్యారం సంయుక్త మండల కార్యదర్శి
బిల్లా కంటి సూర్యం మాట్లాడుతూ దేశంలో 60 శాతం మంది వ్యవసాయ రంగంలో పని చేస్తున్నారని వారిలో 14 కోట్ల మంది వ్యవసాయ కార్మికులు ఉన్నారని అన్నారు తక్కువ ఆదాయంతో తగినంత ఉపాధి లేక పోవడంతో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వ్యవసాయ కార్మికుల వేతనాలు కనీసం 600 రూపాయలకు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు %స్త్ర%వ్యవసాయ కార్మికులను ప్రత్యేక వర్గం గా గుర్తించి వారికి సమగ్ర చట్టం చేసి వారి సంక్షేమానికి చర్యలు తీసుకోవాలని అన్నారు . 50 సంవత్సరాలు పైబడిన వ్యవసాయ కార్మికులకు నెలకు కనీస పెన్షన్ 10000 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు వారి పిల్లలకు కేజీ టు పీజీ ఉచిత విద్య అందించాలని ఆరోగ్య బారిన పడిన వ్యవసాయ కార్మికులకు ఆరోగ్యశ్రీ ద్వారా అన్ని వ్యాధులకు ఉచిత వైద్యం అందించాలని డిమాండ్ చేశారు వ్యవసాయ కార్మికులకు ఇండ్ల స్థలాలు కేటాయించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించడానికి కేంద్రం రాష్ట్రం ప్రభుత్వాలు 10 లక్షల నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు వ్యవసాయ కార్మికుల కుటుంబాలకు నాణ్యమైన విద్య ఉచిత వైద్యం అందించాలని వారికి ఐడి కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు అలానే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాలకవర్గాలకు కొమ్ముకాస్తూ సమస్యలపై ఉద్యమకారులను కూడా సహించడం లేదు కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ ప్రయోజనాల కోసం మతోన్మాదాన్ని ఉపయోగిస్తూ ఫాసిస్టు అణిచివేత చర్యలను పాల్పడుతుంది రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం కూడా ప్రజా ఉద్యమాలను పోలీసు దమన కాండతో అణిచివేస్తుంది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని వ్యవసాయ కార్మికులకు హక్కుల సాధనకై ఉద్యమాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికులు పూజల లచ్చయ్య ,బత్తుల కృష్ణ ,చిన్నం రాము ,వాసంశెట్టి అప్పయ్య ములుకూరి ప్రభాకర్ రెడ్డి గణేష్ తదితరులు పాల్గొన్నారు

# దర్జాగా వెర్టెక్స్ హెరీమ్స్ అక్రమంగా వెంచర్ నిర్మాణం...?

- ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే భారీ రోడ్డు నిర్మాణం...?
- అక్రమ వెంచర్ నిర్మాణం తో ప్రభుత్వ ఆదాయానికి గండి....?
- వాగుల్లో రోడ్డు వేసిన వెర్టెక్స్ వెంచర్...?



**శుభ తెలంగాణ :**రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ లో ఎకర10 కోట్లు ధర పలుకుతుంది. (తుక్కుగూడ మున్సిపాలిటి) మంఖాల్ గ్రామ రెవిన్యూ పరిధిలోని సర్వే నంబర్122, 135,136,138,141,లో వెర్టెక్స్ వెంచర్ యాజమాన్యం ప్రకృతి సహజ సిద్ధంగా ఉన్న వాగులను వెర్టెక్స్ వెంచర్ యాజమాన్యం వారు సూరన్ చెరువులోకి వెళ్ళే వాగును పూడ్చి వేశారు. మరో ప్రక్క శ్రీశైలం జాతీయ రహదారి నుంచి వెంచర్ లోకి సుమారు 120 ఫీట్లు రోడ్డును ఎలాంటి అనుమతి లేకుండా రోడ్డు నిర్మాణం చేస్తున్నారని తుక్కుగూడ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.వెర్టెక్స్ వెంచర్ యాజమాన్యం వివి వర్మ తనకు ఉన్న ధన బలంతో గ్రామస్థులు వెంచర్ లోపలికి రాకుండా అడ్డుకుంటున్నరాన్ని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సూరాన్ చెరువులోకి వెళ్ళే వాగులో పూడ్చివేసిన ఇరిగేషన్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదంటున్నారు.ఇప్పటికైనా అక్రమంగా రోడ్డు వేసిన వెర్టెక్స్ వెంచర్ యాజమాన్యంపై హెచ్ ఎం ఢీ ఏ,మున్సిపల్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. 60 ఎకరాల భారీ వెంచర్ నిర్మాణం అవుతుంది. ఈ వెంచర్ వెర్టెక్స్ హెరీమ్స్ పేరుతో యజమాని వి.వి.ఆర్ వర్మ ఇతరులు కలిసి నిర్మాణమవు తుంది. ఈ వెంచర్ అక్రమంగా నిర్మించినట్లు స్థానికులు, బాధితులు ఆరోపిస్తున్నారు.
హెచ్.ఎం.డీ.ఏ, మున్సిపల్ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే భారీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నారు. మున్సిపల్ పరిధిలో ఈ వెంచర్ నిర్మాణం జరగకుండా అధికారులు గుర్తించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ వెంచర్ వెర్టెక్స్ హెరీమ్స్ యజమాని వి.వి.ఆర్ వర్మ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. అధికారులు, పోలీసుల అండతో చేతులు కలిపి ఈ అక్రమ వెంచర్ నిర్మించినట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు వస్తున్నాయి. భూముల రేట్లు ఆకాశానికి అంటుతున్న వేళ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. పోలీసులు, అధికారులు వారిపై చర్యలు తీసుకోవాల్సిన వారే చేతులు కలపడంతోపాటు యజమాని వర్మ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాడు. కనీసం వెంచర్ ఏర్పాటు చేయాల్సిన హెచ్ఎం. డీఏనిబంధనల ప్రకారం వెంచర్ చేయాల్సిన అవసరం వుందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

# అవినీతి విఆర్ఓ పై ఏసీబీ దాడులు



**నందిగామ గుడివాడ శుభ తెలంగాణ :**చందర్లపాడు మండలం చందర్లపాడు వీఆర్వోగా గా పనిచేస్తున్న వాసు 4000 రూపాయలు లంచం తీసుకుంటూ ఉండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొన్నారు

# అధికార పార్టీ కబ్జాకోరులకు ఒక న్యాయం, నిలువ నీడ లేని పేదలకు ఒక న్యాయమా?

జవహర్ నగర్ లో కూల్చివేసిన గుడిసెల సందర్శనలో టీపీసీసీటి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి...





**జవహర్ నగర్, జూన్ 28( శుభ తెలంగాణ)**జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అరుంధతి నగర్ లో 1998వ సంవత్సరం నుంచి 2002 వరకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకున్న నిరుపేదలకు అప్పటి ప్రభుత్వం 64 ఎకరాలలో పట్టాలు పంపిణీ చేసింది.ఆ పట్టాలలో నివాసం ఉంటున్న నిరుపేదలను ఈరోజు ప్రభుత్వ అధికారులు నిరంకుశంగా ప్రభుత్వ భూమిలో నివాసం ఉంటున్నారని చెప్పి వారి గుడిసెలను నిర్దాక్షిణ్యంగా కూల్చివేశారు.గుడిసెల కూల్చివేతతో నిరుపేదలు నిరాశ్రయులై రోడ్డున పడ్డారు. వారి గోడు తెలిసిన టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి హుటాహుటిన జవహర్ నగర్ చేరుకుని కూల్చివేసిన గుడిసెలను పరిశీలించి నిరాశ్రయులైన పేదలను ఓదార్చి వారికి అండగా ఉంటామని తెలియజేశారు. ఈ కూల్చివేతలను పరిశీలించిన అనంతరం హరి వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు, కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు రాబందుల్లాగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో కబ్జాలకు పాల్పడి బడా బడా కాంప్లెక్సు ,స్విమ్మింగ్ ఫూల్స్, పెద్ద పెద్ద గృహాలు ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని నిర్మిస్తున్నారని ,నేను ఎన్నోసార్లు జిల్లా అధికారులకు ఫిర్యాదులు చేసినా కనీసం పట్టించుకోలేదని, అదే నిరుపేదలైన ఎంతోమంది ప్రభుత్వం ఇచ్చిన పట్టాల ద్వారా 40, 60 , 100 గజాలలో గుడిసెలు వేసుకుని ఉంటుంటే వాటి మీద కూడా కన్నువేసిన అధికార పార్టీ నాయకులు ప్రభుత్వ అధికారుల ద్వారా కూల్చివేతలకు పాల్పడుతున్నారని, నిరుపేదలకు ఎవరూ అండగా నిలబడరనే ధైర్యంతో ఇలాంటి చర్యలకు దిగుతున్నారని ,కాంగ్రెస్ పార్టీ వారికి అండగా ఉంటుందని, కూల్చివేసిన స్థలాలలోనే మళ్లీ గుడిసెలు వేయిస్తామని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే వాళ్లకి పక్కా ఇళ్ల నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తామని, ఈ పేద ప్రజల జోలికి వచ్చే ముందు గద్దల లాగా, రాబందుల లాగా ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న అధికార పార్టీ నాయకుల పై ముందుగా చర్యలు తీసుకోవాలని, లేదంటే కాంగ్రెస్ పార్టీ ఎంతకైనా తెగిస్తుందని, పేద ప్రజల కోసం ఎంతవరకైనా వెళుతుందని అధికారులకు, అధికార పార్టీ నాయకులకు హెచ్చరిక చేశారు.అనంతరం నిరాశ్రయులైన వారికి హరి వర్ధన్ రెడ్డి భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అద్యక్షులు వేముల మహేష్ గౌడ్ ,ఘణపురం గ్రామ సర్పంచ్ బద్దం గోపాల్ రెడ్డి ,జవహర్ నగర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగపుత్ర నర్సింగ్ రావు, అనిత, జమాల్పురి అరుణ్, బాలరాజు, నాయకులు వేముల గోవర్ధన్ గౌడ్,బద్రి తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర గ్రామ పంచాయతీ జేఏసీ 5వ తేదీన సమ్మె పిలుపు.

**మహబూబాబాద్ శుభ తెలంగాణ :**తెలంగాణ రాష్ట్రంలో జేఏసీ కమిటీ పిలుపు మేరకు గ్రామపంచాయతీ సిబ్బంది గూడూరు మండలం కేంద్రంలోని ఎంపీడీవో రోజా రాణి కి గ్రామపంచాయతీ సిబ్బంది, కారోబార్, బిల్ కలెక్టర్,వాటర్ మ్యాన్, ఎలక్ట్రీషియన్, డ్రైవర్స్, సిబ్బంది అందరూ కలిసి వారి డిమాండ్స్ ను నోటీస్ రూపంలో అందజేశారు. గ్రామపంచాయతీ సిబ్బంది దశలవారీగా సమస్యలను ఎదుర్కొంటూ వారి సమస్యలను తెలంగాణ ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లే విధంగా జేఏసీ కమిటీ అనుబంధ సంఘాలు సిఐటియు, ఏఐటియుసి, బిఆర్ఎస్, ఐఎఫ్టియు అనుబంధ సంఘాలు మద్దతు తెలుపుతున్నాయని, జూలై 5వ తేదీన సమ్మెకు దిగుతామని గూడూరు మండల జేఏసీ ఉపాధ్యక్షులు బత్తుల.వెంకటయ్య తెలిపారు. గ్రామపంచాయతీ సమస్యల పరిష్కారానికి తెలంగాణ ప్రభుత్వం వెంటనే సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరించాలని గ్రామపంచాయతీ సిబ్బంది కోరడం జరిగింది.


**డిమాండ్స్:**

- ☛ గ్రామ పంచాయతీలలో పనిచేసే సిబ్బంది అందరిని వెంటనే పర్మినెంట్ చేయాలి.
- ☛ పిఆర్సి లో నిర్ణయించిన మినిమం బేసిక్ ను వేతనంగా చెల్లించాలి.
- ☛ జీవో నెంబర్ 56 ప్రకారం స్వీపార్లకు 15,600, బిల్ కలెక్టర్, కారోబార్లకు 19,500, కంప్యూటర్ ఆపరేటర్లకు 22,700 గాను వేతనం చెల్లించాలి.
- ☛ గ్రామపంచాయతీ సిబ్బందికి ప్రత్యేక గ్రాంట్ ఏర్పాటుచేసి జీతాలను కూడా గ్రాంట్ ద్వారానే చెల్లించాలి.
- ☛ పెరుగుతున్న జనాభా ప్రకారం గ్రామపంచాయతీ సిబ్బంది సంఖ్య పెంచాలి.
- ☛ ప్రతినెల వేతనాలు చెల్లించాలి. పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి.
- ☛ జీవో నెంబర్ 51 సవరించాలి.
- ☛ ప్రతి సిబ్బందికి 5 లక్షల ఇన్సూరెన్స్, 10లక్షల ప్రమాదా బీమా చెల్లించాలి.
- ☛ గ్రామపంచాయతీ సిబ్బంది ఎవరైనా మరణిస్తే దహన సంస్కారాలకు 30 వేల రూపాయలు చెల్లించాలి.
- ☛ వయసు పైబడ్డ వారి స్థానంలోనే ఆ ఇంటిలో ఒకరిని చేర్పించుకొని ఉద్యోగం కల్పించాలి.
- ☛ రిటైర్మెంట్ బెనిఫిట్ 5 లక్షలు ఇవ్వాలి.
- ☛ ప్రతి సంవత్సరం మూడు జతల యూనిఫామ్స్ తో పాటు సబ్బులు, నూనెలు, చెప్పులు ఇవ్వాలి అవి నగదు రూపంలోనే ఇవ్వాలి.
- ☛ పిఎఫ్,ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి.
- ☛ ప్రతిరోజు పని దినాలలో 8 గంటలు మాత్రమే నిర్ణయం తీసుకోవాలి.
- ☛ గ్రామపంచాయతీ సిబ్బందికి ఆదివారం, పండుగలు, జాతీయ ,అంతర్జాతీయ సెలవు దినాలు వర్తించాలి.
- ☛ గ్రామపంచాయతీ సిబ్బందికి రాజకీయ నాయకుల ఒత్తిళ్లు ఉండకుండా అరికట్టాలనీ గ్రామపంచాయతీ సిబ్బంది అందరు కలిసి గూడూరు మండల ఎంపీడీవో రోజా రాణి కి సమ్మె నోటీసులు అందజేసి వారి డిమాండ్స్ ను తెలియపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు భక్తుల వెంకన్న ప్రధాన కార్యదర్శి ఎండి మొయినోద్దీన్,సలహాదారులు సత్యనారాయణ, కారోబార్లు ముత్తయ్య,ఐలయ్య,నాగయ్య, లాలు, బ్రహ్మయ్య, బాలకృష్ణ, రాఘవేంద్రరావు,సిఐటియు నాయకులు పురుషోత్తం, గ్రామపంచాయతీ సిబ్బంది నాగలి.వెంకన్న, కసరబోయిన.వీరన్న మరియు గూడూరు మండల గ్రామ పంచాయతీ సిబ్బంది పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజాశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా దొడ్ల.వెంకట్ ఏకగ్రీవ ఎన్నిక.

**బంగారు తెలంగాణ కోసం మరో ఉద్యమం తప్పదు.**

**దొడ్ల.వెంకట్,తెలంగాణ ప్రజాశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు.**



**సంగారెడ్డి, జూన్ 28, (శుభ తెలంగాణ)**తెలంగాణ ప్రజాశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా దొడ్ల.వెంకట్ ని పార్టీ రాష్ట్ర నాయకులు బుధవారం నాడు పార్టీ కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.పార్టీ నాయకులు వారికి ఘన సన్మానాలు చేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం నూతన అధ్యక్షులు దొడ్ల.వెంకట్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను ఓటు వేసే యంత్రాలు గా మార్చారని, ఏ ఒక్క వర్గానికి సరైన న్యాయం చేయకపోగా ప్రజా ధనాన్ని వృధా చేస్తూ....రాష్ట్రన్ని అప్పుల పాలు చేశారని,ఉచిత హామిలతో రాష్ట్ర ప్రజలను సోమరులుగా మారుస్తున్నారని ప్రజలకు కావలసింది నాణ్యమైన ఉచిత విద్య,ఉచిత వైద్యం.కానీ తమ రాజకీయ స్వార్థం కోసం ఐదు లక్షల కోట్ల అప్పు చేసి రాష్ట్రాన్ని అదో:గతి పాలు చేశారని ఆయన అన్నారు.ప్రజలు నిజాయితీగా డబ్బుకు మద్యానికి దూరంగా ఉన్నప్పుడే రాష్ట్రానికి మంచి నాయకుడు వస్తాడని,లేదంటే తెలంగాణని ఆ దేవుడు కూడా కాపాడలేడని అన్నారు.రాష్ట్రంలో ఎక్కడ చూసినా అవినీతి,అన్యాయాలు కనిపించడం తప్పా ఎక్కడ అభివృధి లేదని, ప్రభుత్వ ప్రచారాలకొసమే వేల కోట్లు వృధా చేస్తున్నారని ధ్వజమెత్తారు.ఈ కార్యక్రమంలో పార్టీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్త బస్వరాజ్ పాటిల్,పార్టీ రాష్ట్ర నాయకులు కే.వెంకట్ రెడ్డి, కట్కం విరేష్ గుప్త,బ్రహ్మ చారి, ఫయాజ్ విరెష్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

# కంగ్టి సీఐగా బాధ్యతలు స్వీకరించిన జే హన్మంత్



**శుభ తెలంగాణ :**కంగ్టి నూతన సిఐగా జే హన్మంత్ బుధువారం బాధ్యతలు స్వీకరించారు నూతన సిఐ గా బాధ్యతలు స్వీకరించిన జే హన్మంత్ గద్వాల సర్కిల్ లో విధులు నిర్వహించారు గతంలో కంగ్టి సిఐగా పనిచేసిన రాజశేఖర్ వికారాబాద్ పిసిఆర్ కు బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా కంగ్టి సిఐ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జే హన్మంత్ మాట్లాడుతూ.స్థానిక ప్రజలు ప్రజాప్రతినిధుల సహకారంతో ఫ్రెండ్లీ పోలీస్ గా వ్యవహరించి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు ప్రజల భాగస్వామ్యంతో శాంతి భద్రతల పరిరక్షణకు పాటుపడతానని తెలిపారు పోలీసులంటే ప్రజలతో స్నేహభావంతో మెలిగే విధంగా చర్యలు తీసుకుంటానన్నారు శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా, గంజాయి, డ్రగ్స్, మట్కా, పేకాట, గుట్కా, అక్రమ మద్యం మొదలగు విషయాలలో కఠిన చర్యలు తీసుకుంటానని అక్రమాలకు, దొంగతనాలకు, ప్రజల స్వేచ్ఛకు హాని కలిగించే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని అన్నారు భూమి, ప్లాట్ల, ఇండ్ల సమస్యలు ఏమైనా ఉంటే శాంతియుతంగా పరిష్కరించుకోవాలని తెలిపారు అనంతరంపూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ సత్యనారాయణ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైలు లింకు తెగిపోయింది గార్డు అప్రమత్తత తో తప్పిన ప్రమాదం?



**శుభ తెలంగాణ ::**కేసముద్రం సమీపంలో గూడ్స్ రైలుకు పెను ప్రమాదం తప్పింది. కేసముద్రం–ఇంటికన్నె రైల్వే స్టేషన్ల మధ్య బుధవారం ఉదయం విజయవాడ నుంచి కాజీపేట వెళ్తున్న గూడ్సు రైలు లింకు తెగిపోయింది. దీంతో గూడ్స్ గార్డ్ బోగీతోపాటు మరో బోగీని వదిలి ఇంజిన్ వెళ్లిపోయింది.
అయితే అప్రమత్తమైన గార్డ్.. వెంటనే లోకో పైలట్‌కు సమాచారం అందించాడు. దీంతో కిలోమీటరు దూరం వెళ్లిన తర్వాత లోకోపైలట్ రైలును ఆపేశాడు. మళ్లీ వెనక్కి వచ్చి విడిపోయిన బోగీలతో లింకు తగిలించుకుని అక్కడి నుంచి వెళ్లిపోయింది. ఈ నెల 2న ఒడిశాలోని బహనాగ బజార్ రైల్వే స్టేషన్‌లో మూడు రైళ్ల ఢీకొన్న తర్వాత వరుసగా ప్రమాదాలు జరుగుతున్న విషయం తెలిసిందే...

# తాడువాయి ఉపా కేసును ఎత్తివేయాలి




- సంధ్య తదితరులపై పెట్టిన తాడ్వాయి ఉపా కేసును ఎత్తి వేయాలి.
- నిర్బంధ చట్టాల అమలులో మోడీ, కేసీఆర్ లకుతేడాలేదు..
- ఐఎఫ్టియుఉపాధ్యక్షులు అనూరాధ

**మహబూబాబాద్: శుభ తెలంగాణ** :తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన సంధ్య, విమలలతో పాటు దేశవ్యాప్తంగా వున్న 150 మంది మేధావులపై ఉపా చట్టాన్ని ప్రయోగించిన ఘనత కేసీఆర్ దేనని ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అనూరాధ అన్నారు.తోటి తెలంగాణ వుద్యమ కారులపై ఉపా చట్టాన్ని ప్రయోగించటం కేసీఆర్ నియంత స్వభావానికి అద్దం పడుతున్నదని ఆమె అన్నారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ప్రగతిశీల మహిళా సంఘం(పి ఓ డబ్ల్యు)ఆధ్వర్యంలో నలంద కళాశాలలో జరిగిన సదస్సులో ఆమె ప్రసంగించారు. దేశవ్యాప్తంగా వున్న మేధావులు, పౌర హక్కుల కార్యకర్తలు 152 మందిపై మావోయిస్టులతో కలిసి కుట్ర చేసినట్లుగా తప్పుడు కేసుబనాయించటం అన్యాయమన్నారు.వీరిలో ప్రొఫెసర్లు,లాయర్లు, పౌర హక్కుల నేతలు,ప్రజాసంఘాల నాయకులు వున్నారని అన్నారు. బిన్న రాజకీయ అభిప్రాయాలు కలిగిన వారంతా మావోయిస్టులతో కలిసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా కుట్ర చేశారనటంలో అర్థం లేదన్నారు. ఒకవైపు దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఫాసిస్టు నిర్బంధాన్ని ప్రయోగిస్తూ నల్ల చట్టాల కింద మేధావులను వామ పక్ష లౌకిక ప్రజాస్వామిక శక్తులపై కుట్ర కేసులు మోపుతూ వారిని జైళ్లలో నిర్బంధిస్తుండగా బీజేపీకి ప్రత్యామ్నాయ పార్టీగా చెప్పుకుంటున్న బీఆర్ఎస్ తెలంగాణలో ప్రజాస్వామిక శక్తులపై అదే కాలంచెల్లిన నల్ల చట్టాలను ఉపయోగిస్తున్నదని ఆమె అన్నారు. బిజెపి బీఆర్ఎస్ రెండు ఒకే తాను గుడ్డలని, ఒకరిని మించి మరొకరు ఫాసిస్టు నిర్బంధాన్ని ప్రజలపై మోపుతున్నారని అన్నారు.జైళ్లలో వున్న వారిని, చనిపోయిన వారిని కూడా తాడ్వాయి కుట్ర కేసులో ముద్దాయిలుగా చేర్చటం హాస్యాస్పదంగా వుందని, హరగోపాల్ తదితర ఆరుగురిపై తాడ్వాయి కేసుతొలగించిన సందర్భంలో కూడా మరణించిన వారిపేర్లు తీసేయలేదని అన్నారు. ఉపా చట్టాన్ని మొత్తంగా రద్దు చేయాలని అనురాధ డిమాండ్ చేశారు.తాడ్వాయి కుట్ర కేసు రద్దు కోసం ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ఐక్యంగా ఉద్యమించాలని ఆమె కోరారు. పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు గుజ్జు క్రిష్ణవేణి జరిగిన సదస్సులో జిల్లా కార్యదర్శి ఊకె పద్మ,రాష్ట్ర నాయకులు ఆగబోయిన నర్సక్క,జడ ఐలమ్మ, చిన్నం లక్ష్మీ, తుడుం అనూరాధలు ప్రసంగించారు. అనంతరం వివేకానంద సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి అక్కడ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈకార్యక్రమంలో పి ఓ డబ్ల్యు జిల్లా నాయకులు జక్కుల కొమురక్క,బట్టు బిన్నమ్మ,శివ్వారపు శారదమ్మ,పోతుల మీనమ్మ,దనసరి నాగమణి,యశోద, మార్తి సైదమ్మ,కళమ్మ మౌనిక తదితరులు పాల్గొన్నారు..


## ఆట స్థలం కోసం విద్యార్థుల పోరాటం.



**శుభ తెలంగాణ** :మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం సీతా నాగారం గ్రామంలో విద్యార్థులు ఆటస్థలం కోసం ధర్నాకు దిగడం జరిగింది. వివరాల్లోకి వెళితే గిరిజన ఆశ్రమ పాఠశాల ముందు స్థలంలో ఎప్పటికప్పుడు విద్యార్థులు అక్కడ ఆడుకుంటూ ఉండేవారని ప్రిన్సిపాల్ గంగు తెలియపరిచారు. చాలా సంవత్సరాల నుండి విద్యార్థులు ఈ స్థలంలో ఆడుకుంటూ ఉండేవారని క్రీడలు కూడా ఈ ఆవరణలోనే జరిపే వారమని ఆయన తెలియపరుస్తూ బుధవారం రోజున ఆ స్థల యజమాని మాజీ సర్పంచ్ జాటోతో. హంజా స్థలంలో ఆటలు ఆడకూడదని కంచ వేయడం జరిగింది. కానీ విద్యార్థులు మాత్రం అతనిని కంచ వేయకూడదని అక్కడే ఉండి భగభగ మండే మండుటెండలో 2 గంటల పాటు ధర్నాకు దిగడం జరిగింది. ప్రిన్సిపల్ గంగు మాట్లాడుతూ ఈ స్థల కేటాయింపు కొరకు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి గిరిజన ఆశ్రమం పాఠశాలకు చెందే విధంగా చేస్తామని ఆయన తెలిపారు.

## భారత మాజీ ప్రధాని దివంగత శ్రీ పివి నరసింహారావు గారి 102 జయంతి

- హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్‌లోని పివి ఘాట్‌లో భారత మాజీ ప్రధాని దివంగత శ్రీ పివి నరసింహారావు గారి 102 జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి లిరాష్ట్ర గిరిజన, స్త్రీ -శిశు సంక్షేమ శాఖల మంత్రి వర్యులు శ్రీమతి సత్యవతి రాథోడ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు.
- మంత్రి సత్యవతి రాథోడ్ కామెంట్స్....



**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :**

- క్లిష్ట సమయాల్లో ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టి దేశాన్ని కాపాడిన ఆధునిక భారతదేశ నిర్మాత, తెలంగాణ ముద్దుబిడ్డ పీవీ నరసింహారావు.
- ప్రధానిగా పీవీ ప్రవేశపెట్టిన సంస్కరణలతో దేశం ఆర్థికంగానే కాకుండా, అణుశక్తి, విదేశాంగ విధానం, అంతర్గత భద్రత వంటి రంగాల్లో గుణాత్మక అభివృద్ధి సాధించింది.
- పీవీ గొప్ప రాజనీతిజ్ఞుడని, బహుభాషా కోవిదుడు.
- నూతన ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకొచ్చిన మహోన్నత వ్యక్తి.
- ప్రపంచంలో భారతదేశ ప్రతిష్టను పెంచిన మాజీ ప్రధానిని కేంద్రం పట్టించుకోకపోవడం బాధాకరం.
- దేశం ఆపదలో ఉన్నప్పుడు జాతి అభివృద్ధికి బాటలు వేస్తూ ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చారు.
- నరసింహారావుకు భారతరత్న ఇవ్వాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్న.
- నరసింహారావును గౌరవించడంలో కేంద్రం విఫలమైనప్పటికీ తెలంగాణ ప్రభుత్వం ఆయన జయంతి ఉత్సవాలను ఏడాది పాటు నిర్వహించి ఘనంగా సత్కరించింది.
- తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే గొప్ప వ్యక్తి నరసింహారావు.

## వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేసి రోజు కూలి 600 ఇవ్వాలి.



**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :** తదితర డిమాండ్లతో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు నెల్లికూరు మండల కేంద్రంలో ధర్నా చేసి తాసిల్దార్గారికి వినతిపత్రం ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు బండపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశంలో 14 కోట్ల వ్యవసాయ కార్మికులు ఉన్నారు. వీరంతా అసంఘటిత రంగంలో ఉన్నారు వీరి శ్రమ శక్తి పైనే దేశ ఆర్థిక రంగం సింహ భాగంలో ఉన్నది. కానీ వీరి కుటుంబాలు దుర్భర దారిద్ర్యాన్ని వెల్లదిస్తున్నవి. వీరికి సంవత్సరంలో ఆరు నెలలు పని ఉండటం లేదు. పైగా వ్యవసాయంలో యాంత్రికరణ పెరగడంతో వీరి కుటుంబాలు అర్ధాకలితో అలమటిస్తున్నాయి. వీరికి మీరు పిల్లలకు విద్య వైద్య సౌకర్యాలు లేవు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా వీరికి సమగ్ర చట్టం చేసి తక్షణమే అమలు పరచా లన్నారు. సంగం జిల్లా ప్రధాన కార్యదర్శి పుంజంపల్లి వీరన్న మాట్లాడుతూ 50 సంవత్సరాలు దాటిన వారికి ఐడి కార్డులు ఇస్తూ 10000 జీవన భృతి ఇవ్వాలి. వీరికి డబుల్ బెడ్ రూములు ఇవ్వాలి. స్థలం ఉన్నవారికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 10 లక్షల రూపాయలు ఇంటి నిర్మాణం కోసం ఇవ్వాలి. వీరి కుటుంబాలకు నాణ్యమైన ఉచిత విద్య వైద్య సౌకర్యాలు కల్పించా లన్నారు. లేనట్లయితే మా ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా తీవ్రతరం చేస్తామని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో నెల్లికుదురు సంయుక్త మండల కార్యదర్శి ఇరుగు అనిల్ కుమార్, బొంతల పల్లి సాయిలు, మూల కలపల్లి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

## హిందూ ధర్మ పరిరక్షణ కోసం కృషి చేయాలి



**శుభ తెలంగాణ : చింతపల్లి** మండల కేంద్రంలోని హిందూ ధర్మ పరిరక్షణ కోసం ప్రతి ఒక్క హిందువు కృషి చేయాలని బజరంగ్ దళ్ మండల సంయోజక్ సోమరాజు ప్రదీప్ కుమార్ విశ్వహిందూ పరిషత్ గంట జగదీశ్వర్ యాదవ్ పిలుపునిచ్చారు చింతపల్లి మండలంలోని హిందూ ధర్మాన్ని కాపాడడం కోసం 1964 లో విశ్వహిందూ పరిషత్ ఏర్పడినది ఆయన పేర్కొన్నారు విశ్వహిందూ పరిషత్ ఏర్పడి చేయడానికి వచ్చే ఏడాదికి 60 ఏళ్లు గడుస్తున్నందున చింతపల్లి మండలంలోని ప్రతి గ్రామంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ కమిటీ వేయాలని పిలుపునిచ్చారు విశ్వహిందూ పరిషత్ లేని గ్రామం ఉండకూడదని కార్యకర్తలకు సూచించారు హిందువులు ఎలాంటి ఆపదలో ఉన్న విశ్వహిందూ పరిషత్ ముందుంటానని అదేవిధంగా గో చట్టాన్ని పక్కగా అమలు చేయాలని డిమాండ్ చేశారు ప్రతి ఒక హిందూ బంధువులంతా కలిసిమెలిసి ఉండాలని తెలిపారు

## అల్లూరి సీతారామరాజు జయంతికి హాజరుకానున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**ఇబ్రహీంపట్నం, శుభ తెలంగాణ :**జులై 4వ తేదీన గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహిస్తున్న అల్లూరి సీతారామరాజు 125వ జయంతి ఉత్సవాల కార్యక్రమమునకు గౌరవ భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిధిగా హాజరు అవుతున్న సందర్భంగా రాష్ట్రపతి పర్యటనకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లపై బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ హరీశ్ సంబంధిత అధికారులతో చర్చించారు.

ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లకు సంబంధించి వివిధ శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలని అన్నారు.

రాష్ట్రపతి పర్యటన జరిగే మార్గాలలో రోడ్ల మరమ్మతులు, బారికేడింగ్ చేపట్టాలని కోరారు. పర్యటన సందర్భంగా విస్తృత బందోబస్తు చేపట్టాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. నిరంతర విద్యుత్ సరఫరా, వైద్య బృందాలను నియమించడం, తగు పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. రాష్ట్రపతి పర్యటనలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా, లోపాలు లేకుండా చూడాలని, ప్రోటోకాల్ ను అనుసరించి ఏవిధమైన లోటుపాట్లు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో రాష్ట్రపతి పర్యటనను విజయవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీవో చంద్రకళ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకటేశ్వర్ రావు, రోడ్లు భవనాల అధికారి శ్రవణ్ ప్రకాష్, ట్రాన్స్ కొ అధికారి, అగ్నిమాపక శాఖ అధికారి, క్షత్రియ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు, మెంబర్ రామకృష్ణ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపేట డిస్టిక్ ప్రెసిడెంట్గా రాఘవేందర్ నియామకం

మానవ హక్కుల పట్ల సంపూర్ణ అవగాహన విద్యార్థులలో ప్రజలలో కలిగించాలి అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్

**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :**నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా నేషనల్ హ్యూమన్ రైట్స్ మంగళపల్లి హుస్సేన్ నిర్వహించిన సమావేశంలో ఈరోజు నారాయణపేట డిస్టిక్ ప్రెసిడెంట్గా డి రాఘవేందర్ ను నియమిస్తూ పత్రిక ప్రకటన తెలిపి ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో మండల కమిటీలు పూర్తిచేసి మన హక్కుల పట్ల విద్యార్థులకు ప్రజలలో చైతన్యం కలిగించాలని అన్నారు, విద్యా వైద్య ఆరోగ్యం రెవెన్యూ న్యాయ సమస్యలపై స్పందించి న్యాయం చేయాలన్నారు ఈ సందర్భంగా డి రాఘవేందర్ మాట్లాడుతూ నాకు అవకాశం ఇచ్చిన ప్రెసిడెంట్ కు హుస్సేన్ సార్ కు ప్రత్యేక అభినందనలు తెలపడం జరిగింది,



## సీఎం కేసీఆర్ గారి ఆశీస్సులతో పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశా

- నాకు ఓట్లేసిన ప్రజల రుణం తీర్చుకుంటున్నా....
- కొడకండ్ల మండలానికి అడిగినన్ని నిధులు ఇచ్చా....
- మినీ టెక్స్టైల్ పార్కు కు త్వరలో మంత్రి కేటీఆర్ గారితో శంకుస్థాపన చేయిస్తా....
- కొడకొండ్ల అభివృద్ధి బాధ్యత నాది...మరోసారి %దీ=హా% పార్టీని అధికారంలోకి తీసుకొచ్చే బాధ్యత మీది
- జనగామ జిల్లా, పాలకుర్తి నియోజకవర్గం, కొడకండ్ల మండల కేంద్రంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి ఎర్రబెల్లి



**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :** పాలకుర్తి నియోజకవర్గం కొడకండ్ల మండల కేంద్రంలో వివిధ అభివృద్ధి పనులకు రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచి నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ముందుగా కొడకండ్ల మండల కేంద్రంలో రూ.70 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనానికి, రూ.15 లక్షల వ్యయం తో నిర్మించిన గ్రంథాలయ భవనాన్ని ప్రారంభించారు. ఆ తరువాత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూమాలలు వేసి, నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శివలింగయ్య, అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రెవ. డా. ఇంజమూరి గాబ్రియేల్ మెర్సీ 30 వ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు..




**బిషప్ డా దుర్గం ప్రభాకర్**
**సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు**

**శుభ తెలంగాణ :** ఐ.పి.సి ఎల్షాద్దాయి చర్చ్ తాళ్లగడ్డ, సూర్యాపేట.సీనియర్ పాస్టర్, ఐ.పి.సి పాస్టర్స్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు. రెవ.డా.ఇంజమూరి గాబ్రియేల్ మెర్సీ 30 వ పెళ్లి రోజును ఘనంగా నిర్వహించినారు ఈ సందర్భంగా బిషప్ సి. హెచ్. సాల్మాన్ రాజు వాక్య పరిచర్య చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ డా దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని దేవుణ్ణి ప్రార్థిస్తూ . రెవ డా. పి.జాన్ మార్క్ (డబ్ల్యూ యం. ఇ.) ఉమ్మడి తెలుగు రాష్ట్రల డైరెక్టర్,రెవ. మిట్టగడుపుల ఆజార్య, రెవ. ఆర్ రూబెన్ సూర్యాపేట జిల్లా క్రమశిక్షణ కమిటీ వైస్ చైర్మన్, రెవ. జి. బాబు రావు సూర్యాపేట జిల్లా పాస్టర్స్ వర్కింగ్ ప్రెసిడెంట్, రెవ. గుగులోత్ బాలాజీ నాయక్ చివ్వేంల మండల పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు,పాస్టర్ తీగల జాన్సన్, పాస్టర్ సందీప్,పాస్టర్ పీటర్ హనోక్ ,పాస్టర్ ధరవత్ సాంసన్ నాయక్, పాస్టర్ శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com